www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 3 మార్చి 2023
5
చిత్తూరు



విద్యాదాన ట్రస్ట్‌కు రూ.10 లక్షలు విరాళం



ప్రజాశక్తి - తిరుపతి అర్బన్: శ్రీ వేంకటేశ్వర విద్యాదాన ట్రస్టుకు 10 లక్షల ఒక వెయ్యి 16 రూపాయలను గురువారం విరాళంగా అందించారు. తిరుపతికి చెందిన కె.శ్రీనివాస్, జగదీష్ చంద్ర ఈ మేరకు విరాళాన్ని తిరుపతిలోని శ్రీ పద్మావతి విశ్రాంతి గహంలో జేఈవో సదా భార్గవికి అందజేశారు. దేవస్థానం విద్యాశాఖాధికారి డాక్టర్ భాస్కర రెడ్డి పాల్గొన్నారు.

అంతా బిజీ..బిజీ..!

- పోలింగ్‌కు దగ్గరపడుతున్న సమయం
- ఎన్నికల ఏర్పాట్లలో అధికారులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఎంఎల్‌సి ఎన్నికల సమయం దగ్గర పడుతున్న కొద్ది అధికారులు బిజిబిజీగా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు పోలీస్ ఉన్నతాధికార్లలో జిల్లా ఎస్పీ గట్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీచేశారు. మొత్తంగా 48 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలున్నట్లుగా గుర్తించారు. మరోవైపు పోలింగ్‌పై ఇప్పటికే ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికార్లకు స్థానిక పివికేయన్ డిగ్రీ కళాశాల్లో మొదటివిడత శిక్షణ పూర్తిచేశారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రిసైడింగ్ అధికారి అనివార్య కారణాలతో పోలింగ్ విధులకు హాజరు కాకుంటే సహాయఎన్నికల అధికారి ప్రిసైడింగ్ అధికారిగా వ్యవహరించాల్సి ఉంటుంది. ఓపిఒలుగా (సహాయకులు)గా ఇద్దరు ఉంటారు.

ఉపాధ్యాయ 8, పట్టభద్రులు -22

తూర్పు రాయలసీమ చిత్తూరు, ప్రకాశం, నెల్లూరు ఎంఎల్‌సి ఉపాధ్యాయ, పట్టభద్రుల స్థానాలకు ఉపాధ్యాయ ఎంఎల్‌సి స్థానానికి 8 మంది, పట్టభద్రుల స్థానానికి 23 మంది నామినేషన్లు దాఖలు చేశారు. పట్టభద్రుల స్థానానికి స్వతంత్ర అభ్యర్థి తన నామినేషన్ ఉపసంహరించుకోవడంతో 22మంది పట్టభద్రుల ఎంఎల్‌సి బరిలో నిలవగా ఎనిమిది మంది ఉపాధ్యాయ ఎంఎల్‌సి బరిలో నిలిచారు. పోటీలో నిలిచిన అభ్యర్థులు ప్రచారాన్ని ప్రారంభించారు. ఈనెల 11వ తేది ప్రచారానికి తెరపడనుంది.

13న పోలింగ్..

ఈనెల 13వ తేదీ ఎంఎల్‌సి ఎన్నికల పోలింగ్ ఏర్పాట్లలో అధికారులు నిమగ్నమయ్యారు. ఏడో తేదీ లోపుగా ప్రభుత్వ సిబ్బంది ద్వారా మాత్రమే పోలింగ్ స్లిప్పులు పంపిణీ చేయాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎం. హరినారాయణన్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. చిత్తూరు జిల్లా 48 పోలింగ్ స్టేషన్ల పరిధిలో మొత్తం ఓటర్లు- 54,152 మంది. పట్టభద్రుల ఓటర్లు ఇందులో 35,189 పురుషులు, 18,960 మంది మహిళలు, ముగ్గురు ఇతరులు. ఇక ఉపాధ్యాయ ఓటర్లు చిత్తూరు జిల్లా మొత్తం 31 పోలింగ్ స్టేషన్ల పరిధిలో మొత్తం ఓటర్లు-3,887 మంది ఉండగా ఇందులో 2,341 పురుషులు, 1,546 మంది మహిళలు ఉన్నారు.

ఎంఎల్‌సి ఎన్నికల్లో ఓటు ఇలా వేయాలి..

పిఓ (పోలింగ్ ఆఫీసర్) ఇచ్చిన మార్కర్ పెన్‌తోనే ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకోవాలని అన్నారు. పట్టభద్రుల సంబంధించి ఓటుహక్కు వినియోగించే ఓటర్లకు ఎడమచేతి చూపుడు వేలుకు, ఉపాధ్యాయుల సంబంధించి ఓటుహక్కు వినియోగించే ఓటర్లుకు కుడిచేయి మధ్య వేలుపై మార్కింగ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఓటుహక్కు వినియోగించుకునేవారు తప్పనిసరిగా ఏదైన గుర్తింపు కార్డు తప్పని సరిగా తీసుకు రావాలి. అలాగే ఓటర్ ఐడికార్డు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, పాస్‌పోర్టు, పట్టాదార్ పాస్‌పుస్తకం, ప్రభుత్వ ఉద్యోగులు అయితే ఆ శాఖకు సంబంధించిన ఐడి కార్డును ఏదైన ఒక్కటి గుర్తింపు కార్డుతో వచ్చి ఓటుహక్కును వినియోగించుకోవాడానికి తీసుకురావాలి.

బ్యాలెట్ పేపర్ ఇలా...

పట్టభద్రుల ఎమ్మెల్సీకి బ్యాలెట్ పేపర్ తెలుపు రంగులో, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీకి బ్యాలెట్ పేపర్ పింక్ కలర్‌లో ఉంటాయి. ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో ఓటు ఎలా వేయాలి (హౌ టు ఓట్) దానికి సంబంధించి పోస్టర్స్ ఏర్పాటు చేయనున్నారు. ఈనెల 13న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నారు. ఈనెల 16న ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఉదయం ప్రారంభిస్తారు. పట్టభద్రులకు సంబంధించి కౌంటింగ్ కేంద్రాన్ని ఆర్‌విఎస్ కళాశాలలో ఉపాధ్యాయుల ఓట్లు లెక్కింపుకు సంబంధించి లా కాలేజ్‌లో నిర్వహించన్నారు. ఓట్లు లెక్కింపు కేంద్రంలోనికి ఫారం 18 ద్వారా పాస్ పొందవలసి ఉంటుందన్నారు. పట్టభద్రుల ఓట్లు లెక్కింపుకు 20 టేబుల్‌ను, ఉపాధ్యాయుల ఓట్లు లెక్కింపునకు 14 టేబుల్ ఏర్పాటు చేయనున్నారు.



ఎంఎల్‌సి ఎన్నికల పోలింగ్ కేంద్రం ఆర్‌విఎస్ ఇంజినీరింగ్ కళాశాలను పరిశీలిస్తున్న జిల్లా రిటర్నింగ్ అధికారి, జిల్లా ఎస్పీ

కౌంటింగ్ ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు పట్టభద్రుల, ఉపాధ్యాయుల నియోజకవర్గ ఎంఎల్‌సి ఎన్నికలు మార్చి 13న జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో ఇందుకు సంబంధించి ఆర్‌విఎస్ కాలేజీలో కౌంటింగ్ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారి యం.హరినారాయణన్, జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ రిషాంత్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. ఆర్‌విఎస్ కౌంటింగ్ కేంద్రంలో పట్టభద్రుల, ఉపాధ్యాయుల నియోజకవర్గ ఎంఎల్‌సి ఓట్ల లెక్కింపులో భాగంగా రిసెప్షన్ సెంటర్, స్ట్రాంగ్ రూమ్‌ల ఏర్పాటు, కౌంటింగ్‌కు టేబుల్స్ ఏర్పాటు, కౌంటింగ్ సందర్భంగా వచ్చే వారికి కౌంటింగ్ సిబ్బందికి భోజన ఏర్పాట్లు, బందోబస్తు, మీడియా సెంటర్ ఏర్పాటు, సంబంధిత అంశాలపై కలెక్టర్, ఎస్పీలతో జెసి, ఎఎస్‌పి జగదీష్, డిఆర్‌ఓ ఎన్.రాజశేఖర్‌తో కలిసి పరిశీలించారు. ఆర్‌విఎస్ కాలేజ్‌లో పట్టభద్రుల ఎంఎల్‌సి ఓట్ల లెక్కింపు, లా కాలేజీలో ఉపాధ్యాయుల ఓట్ల లెక్కింపు నిర్వహణలో భాగంగా ఏర్పాటు చేయవల్సిన బ్యారి కేడింగ్, స్ట్రాంగ్ రూమ్ నుంచి ఓట్ల లెక్కింపుకు బ్యాలెట్ బాక్స్‌ల తరలింపు, తదితర అంశాలను పరిశీలించారు. ఓట్ల లెక్కింపు నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు ఆర్ అండ్ బి అధికారులతో సమన్వయం చేసుకొని చేయాలని చిత్తూరు ఆర్డీఓ రేణుకాను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్ అండ్‌బి ఎస్‌ఈ దేవానందం, జడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి, పూతలపట్టు, పెనుమూరు, తహశీల్దార్‌లు విజయ్‌భాస్కర్, సురేష్‌బాబు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్, జెసి, ఎస్పీ

బస్సు కోసం బడిపిల్లల నిరసన



గుడిపల్లిలో రోడ్డుపై బైఠాయించిన విద్యార్థులు

ప్రజాశక్తి- గుడిపల్లి: ప్రభుత్వ ఆర్టీసీ బస్సులు సమయానికి నడవడం లేదంటూ గురువారం నాడు గుడిపల్లిలో విద్యార్థులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ గతంలో ఆర్టీసీ డిపో మేనేజర్‌కు తమ గోడును వినిపించుకున్నా పట్టించుకోకపోగా విద్యార్థులను వ్యక్తిగతంగా దూషించి మీకు దిక్కున చోటు చెప్పుకోమంటూ ఎదురుదాడికి దిగారని తెలిపారు. నిరసన విషయం తెలుసుకున్న గుడిపల్లి మండలం ఎస్సై రామాంజనేయులు సిబ్బందితో అక్కడి చేరుకుని విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తామని హామి ఇవ్వడంతో విద్యార్థులు తమ నిరసనను విరమించారు. అనంతరం తమను దూషించిన ఆర్టీసీ డిపో మేనేజర్ తమకు క్షమాపణ చెప్పాలని కోరారు.

ఆర్టీసీ తీరుపై విద్యార్థుల నిరసన- డిపో ఎదుట ధర్నా

కుప్పం: కుప్పం ఆర్టీసీ పంచాయతీ పోలీస్‌స్టేషన్‌కు చేరింది. పరీక్షలు సమీపిస్తున్న సమయంలో విద్యార్థులకు సరిపడా బస్సు సర్వీసలు నడపాలంటూ గుడుపల్లి మండలానికి సంబంధించిన విద్యార్థులు తమ తల్లిదండ్రులను వెంటపెట్టుకొని ఆర్టీసి అధికారుల దగ్గరకు వెళ్లారు. ఆర్టీసీ వారు వారితో నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో పాటు మీ తాతలకు చెప్పి బస్సులు వేయించుకొండి అంటూ వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. ఈనేపథ్యంలో విద్యార్థులు గురువారం కుప్పం ఆర్టీసి డిపో ఎదుట ధర్నా చేపట్టారు. అయితే విద్యార్థులు సౌకర్యార్థం ఆర్టీసీ బస్సులను నడుపుతామంటూ ఆర్టీసీ డిఎం స్వామి హామీ ఇవ్వగా విద్యార్థుల పట్ల దురుసుగా ప్రవర్తించిన ఉద్యోగి సైతం క్షమాపణ చెప్పడంతో సమస్య సద్దుమనిగింది. ఈక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ఆర్టీసి ఉద్యోగి నోరు జారడం మళ్లీ వివాదస్పదంగా మారింది. మాకు మనుషులు ఉన్నారు.. మేము కొట్టిస్తామంటూ తమను భయపెట్టారు అంటూ మళ్లీ ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా చేపట్టారు. కుప్పం ఆర్టీసీ అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అనంతరం ఆర్టీసీ అధికారులు తీరుని నిరసిస్తూ పోలీస్‌స్టేషన్ వద్ద నిరసన వ్యక్తం చేసేందుకు ప్రయత్నించగా విద్యార్థులకు కుప్పం అర్బన్ సీఐ శ్రీధర్ నచ్చజెప్పారు. ఏదైనా సమస్యలుంటే మాట్లాడి పరిష్కరించుకోవాలని కానీ, ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేస్తానని సిఐ స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో విద్యార్థులు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. కాగా చిన్నపాటి విషయాన్ని పెద్దది చేస్తున్నారని పలువురు ఆర్టీసీ ఉద్యోగులతో పాటు విద్యార్థులకు సద్దిచెప్పడంతో సమస్య పరిష్కారమైనట్లు సమాచారం. ఏది ఏమైనా కుప్పంలో ఆర్టీసీ అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై సర్వత్ర విమర్శలు వ్యకమవుతున్నాయి.



కుప్పంలో నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు

త్వరలోనే తిరుమలకు 'ఒలెక్ట్రా ఈ-బస్సులు'

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (ఎంఈఐఎల్)తిరుమలను సందర్శించే భక్తుల సౌకర్యార్థం తిరుమల తిరుపతి దేవస్థానానికి ఉచితంగా అందించే ఎలక్ట్రిక్ బస్సుల నమూనా సిద్ధమయ్యింది. ఎం ఈ ఐ ఎల్ గ్రూప్ అనుబంధ కంపెనీ ఒలెక్ట్రా గ్రీన్ టెక్ లిమిటెడ్ ఈ బస్సులను హైదరాబాద్ సమీపంలోని తన ప్లాంట్ లో తయారు చేస్తోంది. తి తి దే మార్గదర్శకాలకు అనుగుణంగా రూపొందించిన తొలి బస్సును గురువారం దేవస్థానముల రవాణా విభాగం జనరల్ మేనేజర్ పి వీ శేషారెడ్డి సమగ్రంగా పరిశీలించారు. ఒలెక్ట్రా తయారు చేసిన అత్యాధునిక సౌకర్యాలతో కూడిన 10 ఎలక్ట్రిక్ బస్సులను తిరుమల తిరుపతి దేవస్థానం(తితిదే)కు అందించాలని ఎం ఈ ఐ ఎల్ నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ బస్సులను తిరుమలను సందర్శించే భక్తులకు కాలుష్య రహిత ప్రయాణం అందించేందుకు టీటీడి వినియోగించనుంది. టి టి డి అధికారులకు బస్సు పనితీరును ఒలెక్ట్రా ప్రతినిధులు వివరించారు. ప్రయాణికులకు పూర్తి భద్రత కల్పించేలా బస్సును తయారు చేశామని తెలిపారు. బస్సుల్లో ఎలెక్ట్రానిక్ డిస్ప్లే బోర్డ్ ద్వారా ఎక్కడి నుంచి ఎక్కడికి ప్రయా ణిస్తోందో తెలిపే వివరాలు పొందు పరిచారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తిరుమలలో తమ గమ్యస్థానాలకు చేరుకునేందుకు ఇది ఉపయోగపడుతుంది, తిరుమల పవిత్రత, ప్రాశస్త్యాన్ని తెలిపే ఫోటోలను బస్సు పై పొందు పరిచారు. బస్సులో కొద్దిదూరం ప్రయాణించిన శేషారెడ్డి దాని పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేయడం తో పాటు దేవస్థానం పాలకవర్గం, ఉన్నతాధికారులకు దాని పని తీరును వివరిస్తానని తెలిపారు. ఎం ఈ ఐ ఎల్ విద్యుత్ బస్సులను అందించటం సంతోషంగా ఉందని, వీటి వల్ల తిరుమల కొండపై కాలుష్య నియంత్రణ జరుగుతుందని అన్నారు.



శబ్ధ, వాయు కాలుష్యంలేని ప్రయాణం

ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ లిమిటెడ్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కేవీ.ప్రదీప్ ఈ సందర్భంగా మాట్లాడుతూ "ఎం ఈ ఐ ఎల్ భగవంతుని సేవలో ఎప్పుడూ ముందుంటుంది. సంస్థ ప్రయాణంలో వేంకటేశ్వర స్వామి ఇచ్చిన ఆశీర్వాదాలకు ఈ విధంగా కతజ్ఞతలు తెలుపుకోగలుగుతున్నాము. సంస్థ పురోగతి, భవిష్యత్తు ప్రయత్నాలలో ఆ స్వామివారి ఆశీస్సులు తమపై ఉండాలని కోరుకుంటున్నాము. 9 మీటర్ల పొడువున్న 10 ఎలక్ట్రిక్ బస్సులను తిరుమల తిరుపతి దేవస్థానానికి త్వరలో అందించనున్నాము. ఈ-బస్సుల కోసం ఛార్జ్ంగ్? పాయింట్లు కూడా ఏర్పాటు చేస్తున్నాము" అని తెలిపారు. వేంకటేశ్వర స్వామివారి దర్శనం కోసం వచ్చే భక్తులకు పరిశుభ్రమైన, వాయు, శబ్ద కాలుష్యంలేని ప్రయాణాన్నిఈ విద్యుత్ బస్సుల ద్వారా అందిస్తామని ప్రదీప్ తెలిపారు. ప్రస్తుతం తిరుమలలో 12 డీజిల్ బస్సులు భక్తులకు సేవలు అందిస్తున్నాయి. త్వరలో ఒలెక్ట్రా ఎలక్ట్రిక్ బస్సుల సేవలు ప్రారంభం అయితే తి తి దే కు డీజిల్ ఖర్చుల భారం తగ్గటంతో పాటు పర్యావరణం మెరుగు పడేందుకు ఎంతో అవకాశం కలుగుతుంది. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ (ఏపీఎస్ ఆర్ టి సి) ఆధ్వర్యంలో 50 ఒలెక్ట్రా ఎలక్ట్రిక్ బస్సులు ప్రతిరోజూ తిరుపతి , తిరుమల మధ్య నడుస్తూ భక్తులకు సేవలందిస్తున్న విషయం తెలిసిందే.

అభివృద్ధిని కళ్లు తెరచి చూడు లోకేష్

కోట్ల అభివృద్ధి జరిగింది వైసీపీలోనే..! డిప్యూటీ సీఎం నారాయణస్వామి

ప్రజాశక్తి- కార్వేటినగరం: నియోజకవర్గంలో జరిగిన అభివద్ధిని నారా లోకేష్ కళ్లు తెరిచి చూడాలని, అభివృద్ధి జరగలేదని నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటాననిఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణ స్వామి అన్నారు. గురువారం నియోజకవర్గం స్థాయిలో జరిగిన అభివద్ధి పనులపై అధికారులతో కలసి సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ అభివద్ధి జరిగిందని నేను నిరూపిస్తే తండ్రీ, కొడుకులు రాజకీయానికి దూరమవడానికి సిద్ధమా అని డిప్యూటీ సిఎం సవాల్ విసిరారు. సాతంత్ర్యం రాక ముందు నుంచి ఉన్న నిశ్శంక దుర్గం, వెంకటాద్రిపురం, డీఎంపురం, కేఎంపురం, కనికాపురం, గోపిశెట్టిపల్లి గ్రామాలకు దారిసౌకర్యం లేక గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నా 40 ఇయర్స్ ఇండ్రస్ట్రీ అంటూ 14 సంవత్సరాల పాటు సీఎంగా ఉంటూ వచ్చిన చంద్రబాబు ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. అధికారం చేపట్టి మూడున్నర సంవత్సరకాలంలోనే వేల కోట్లు వెచ్చించి పులివెందల తరహాలో తీర్చిదిద్దిన గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో అభివృద్ధి జరగలేదని లోకేష్ చెప్పడం దారుణమని వ్యాఖ్యానించారు. స్క్రిప్టులు చదివి ప్రజలను మభ్య పెట్టేందుకు చూస్తున్నా పిచ్చి తుగ్లక్ లోకేష్‌కు నిజానిజాలు తెలుసుకుని మాట్లాడాలని హితవు పలికారు. అక్రమంగా 400ల ఎకరాలు సంపాదించానని చెబుతున్న పుప్పు లోకేష్ అది నిరూపిస్తే తమ సీఎం జగనన్నతో చెప్పి నీపేరిట రాసిస్తానని అన్నారు. ఎందరో రాజకీయ నాయకులు నిర్మాణాలు చేయలేని రోడ్లను తాను ఉప ముఖ్యమంత్రిగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగనన్న దష్టికి తీసుకెళ్లి పారెస్టులను డీఫారెస్టులు చేయించి రోడ్లు వేయించామని, అదే రోడ్లపై పాదయాత్ర చేసిన లోకేష్ ఓర్వలేక శిలాపలకాలను ధ్వంసం చేయించాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు, లోకేష్‌లు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా ప్రజలు నమ్మబోరని, అధికార పార్టీ చేపట్టిన అభివృద్ధి పనులు ప్రజల కళ్లముందే ఉందని అన్నారు. ఇకనైనా లోకేష్ ప్రభుత్వంపై విషప్రచారం చేయడం మానుకోవాలని లేని పక్షంలో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

పత్రికలు నిజాలను నిర్భయంగా రాయాలి

పత్రికలు నిజాలను నిర్భయంగా రాయాలని, మరొక్కరికి దాసోహం కాకూడదని అప్పుడే ఆ పత్రికకు ప్రజల్లో గుర్తింపు ఉంటుందని డిప్యూటి సిఎం అన్నారు. అభివద్ధి చేసి ఉంటేనే అభివృద్ధి జరిగిందని రాయండని లేకపోతే లేదని నిర్భయంగా రాయండని మీడియాతో అన్నారు. మంత్రి వెంట జిల్లా ప్రధానకార్యదర్శి బాలాజీ, కోఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్రెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు ఎళు మలై(అమ్ములు), భాస్కర్‌రెడ్డి, నారాయణరాజు, రవిశేఖర్‌రాజు, పద్మనాభరెడ్డి, కాళప్ప పాల్గొన్నారు.



రోడ్డు పనులను పరిశీలించిన డిప్యూటీ సీఎం

పాలసముద్రం: కులాలకు, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు చేపడుతున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని డిప్యూటీ సీఎం కె.నారాయణస్వామి తెలిపారు. గురువారం మండలంలో ప్రభుత్వం చేపట్టిన అభివద్ధి పనులను పరిశీలించారు. పురాతన దేవాలయం గోవర్ధనదీశ్వర దేవాలయాన్ని మరమ్మతు చూడు పనులు కూడా ముమ్మరంగా జరుగుతుందని తెలిపారు. టిడిపి నాయకులు ప్రస్తుతం చేస్తున్న అభివద్ధి పనులు చూసి ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. పేద ప్రజలు ఉన్నత స్థాయికి ఎదగాలంటే విద్య ముఖ్యమని విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి నాడు -నేడు పథకంలో విద్యార్థులకు మౌలిక వసతులు, అమ్మఒడి, విద్యాదీవన, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా టై, బెల్టు, ఐడి కార్డు, బూట్లు, పుస్తకాలతో నోటు పుస్తకాలు ఉచితంగా అందిస్తున్నారని అన్నారు.

గొంతెత్తి నిలదీస్తే వేధిస్తున్నారు

నారా లోకేష్‌ను కలిసిన టీచర్లు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

సిపిఎస్ రద్దు విషయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మాటతప్పి మడమతిప్పారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. చంద్రగిరి నియోజకవర్గం గుమ్మడివారి ఇండ్లు క్యాంపు సైట్‌లో నారా లోకేష్‌ను టీచర్లు, నోబుల్ టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కలిసి తమ సమస్యలను విన్నవించారు. యువగళం పాదయాత్ర 32వ రోజు గురువారం 13 కిలోమీటర్ల దూరం నడిచారు. గుమ్మడివారిఇండ్లు విడిదికేంద్రం వద్ద పాదయాత్ర ప్రారంభమయ్యింది. పోలవరపు ఇండ్లు, దామలచెరువు మ్యాంగోనగర్, ముస్లీం సామాజికవర్గీయులతో ముఖాముఖి నిర్వహించారు. కొండేపల్లి వద్ద భోజన విరామం. అక్కడే రైతులతో ముఖాముఖి నిర్వహించారు. అనంతరం యాత్ర పుంగనూరు నియోజకవర్గం పులిచెర్ల మండలం కొమ్మురెడ్డిపల్లి విడిదికేంద్రంలో ప్రవేశించింది. రాత్రికి అక్కడే బస చేయనున్నారు.

గుమ్మడివారిఇండ్లు వద్ద ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రాథమిక విద్య రెండేళ్లకు, మాధ్యమిక విద్య మూడేళ్లకు కుదించారని, దీనివల్ల విద్యా ప్రమాణాలు దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక టీచర్ల భర్తీకి ఇప్పటివరకూ డిఎస్‌సి నిర్వహించలేదన్నారు. ఒక కిలోమీటర్ లోపు పాఠశాలలను విలీనం చేశారన్నారు. 10 మంది విద్యార్థులకన్నా తక్కువ ఉన్న 1500 పాఠశాలలను నేడో రేపో మూసివేయాలని ప్రయత్నిస్తున్నారని, దీనివల్ల మారుమూల ప్రాంతాల్లోని పేద విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. నారా లోకేష్ స్పందిస్తూ రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలో సైకో ప్రభుత్వం ఉపాధ్యాయులను వేధించడమే పనిగా పెట్టుకుందన్నారు. డిమాండ్ల సాధన కోసం పోరాడిన ఉపాధ్యాయులపై, ఉద్యోగులపై కేసులు బనాయించడం నియంతృత్వం పోకడలకు నిదర్శనమన్నారు. గొంతెత్తి నిలదీసేవారిని రకరకాలుగా వేధిస్తున్నారన్నారు. గురువులను దొంగలుగా చిత్రీకరిస్తూ తప్పుడు కేసులు బనాయించడం జగన్మోహన్‌రెడ్డి నీచత్వానికి నిదర్శనమన్నారు. న్యాయమైన హక్కుల కోసం ఉపాధ్యాయులు చేసే పోరాటానికి టిడిపి అండగా ఉంటుందన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చాక జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం బనాయించిన తప్పుడుకేసులను, సస్పెన్షన్లను ఎత్తివేస్తామని హామీ ఇచ్చారు. దామలచెరువులో ముస్లీం సామాజికవర్గం ప్రతినిధులతో ముఖాముఖి నిర్వహించారు. రంజాన్ తోపా రద్దు చేశారని, మైనార్టీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ అందడం లేదన్నారు మైనార్టీ వ్యాపారులకు ఎటువంటి రుణాలు ఇవ్వడం లేదన్నారు. దామలచెరువు ప్రాంతంలో ఉన్న 200 ముస్లీం కుటుంబాలకు పట్టాలు లేవన్నారు. లోకేష్ మాట్లాడుతూ 1985లో మైనార్టీ కార్పొరేషన్ ఏర్పాటు చేశారని, రంజాన్ తోపా, విదేశీ విద్య, పెళ్లికానుక పథకాలను అమలు చేసింది చంద్రబాబని గుర్తు చేశారు. టిడిపి అధికారంలోకి వస్తే ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు చేస్తామన్నారు. నాలుగు పదవులు ఉన్న చెవిరెడ్డి చీర, స్వీట్‌బాక్సు ఇచ్చి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. రైతులతో మాట్లాడుతూ జగన్‌రెడ్డి రైతులేని రాజ్యాన్ని తీసుకొచ్చారన్నారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చాక వ్యవసాయ పెట్టుబడిని తగ్గిస్తామని, వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తామని, వ్యవసాయాన్ని ఉపాధిహామీకి అనుసంధానం చేయాలనే డిమాండ్‌ను కేంద్రంతో పోరాడి చేయాల్సి ఉందన్నారు. మాజీ మంత్రి అమరనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.



పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించుకుందాం



ప్రజాశక్తి-నగరి: పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించుకుందామని ప్రజాసంఘాల నాయకులు పిలుపునిచ్చాయి. గురువారం నగరి మండలంలో పిడిఎఫ్ అభ్యర్థులు పట్టభద్రుల అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి, టీచర్ల అభ్యర్థి పొక్కిరెడ్డి బాబురెడ్డిలను గెలుపు కోసం ప్రజాసంఘాలు ఆధ్వర్యంలో విస్తతప్రచారం నిర్వహించారు. ఈప్రచార కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దండాల సుబ్బారావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వాడ గంగరాజు, నగరి సిఐటియు కార్యదర్శి పెరుమాళ్, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా నాయకులు మైల్‌స్వామి, తంగరాజు, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు సందీప్, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి దక్షిణామూర్తి పాల్గొన్నారు.

ఫైబర్ నెట్ వినియోగదారులకు అదనపు సేవలు



ప్రజాశక్తి- గంగాధరనెల్లూరు: బిఎస్ఎన్ఎల్ ఫైబర్ నెట్ వినియోగదారులకు వాయిస్‌తో పాటు ఇంటర్నెట్ సేవలు, ఐపీటీవీ సర్వీస్ సేవలు అందిస్తున్నట్లు చిత్తూరు బిఎస్ఎన్ఎల్ శాఖ డీఈ సురేంద్రనాథ్ తెలిపారు. గంగాధరనెల్లూరు టెలిఫోన్ ఎక్స్ఛేంజ్‌ను గురువారం డీఈ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌డి బేసిక్‌ప్యాక్ ధర రూ.239, హెచ్‌డీ బేసిక్ ప్యాక్ ధర రూ.279లతో వినాయగదారులకు సేవలు అందుబాటులో ఉందన్నారు. రూ.329లకు కొత్తప్లాన్ ప్రవేశపెట్టామని దీని ద్వారా 20ఎంబీపీఎస్ స్పీడ్‌తో ఇంటర్నెట్ సౌకర్యం, 1000 జీబీ డేటాతో పాటు అపరిమిత కాల్స్ సౌకర్యం కల్పిస్తున్నామని చెప్పారు. పట్టణ ప్రాంతంలోని ప్రజలకు 6 నెలల లేదా ఏడాది పాటు ఫైబర్ సేవలు పొందడానికి రూ.599లు అంటే ఎక్కువ ప్లాన్ ఒక్కసారిగా తీసుకుంటే రూ.2వేలు మోడెం ను ఉచితంగా అందిస్తున్నామన్నారు.

ఎమ్మెల్సీ ఓటు హక్కుపై అవగాహన



ఎమ్మెల్సీ ఓటు హక్కు వినియోగంపై మాట్లాడుతున్న డిడి నాగేశ్వర్ రెడ్డి

ప్రజాశక్తి- యాదమరి: ఎమ్మెల్సీ ఎన్నికలు ఓటుహక్కు వినియోగంపై సచివాలయ సిబ్బంది ఉపాధ్యాయులకు అవగాహన కార్యక్రమం కల్పించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో సచివాలయ, రెవెన్యూ సిబ్బంది ఉపాధ్యాయులకు డిప్యూటీ డైరెక్టర్ వయోజనవిద్య డిడి నాగేశ్వర్రెడ్డి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కును ప్రతిఒక్క పట్టభద్రుడు, ఉపాధ్యాయులు సక్రమమైన పద్ధతిలో వినియోగించుకోవాలని సూచించారు. ఎమ్మెల్సీ ఓటుహక్కు వినియోగంపై గ్రామీణ ప్రాంతాలలోని ప్రతిఒక్కరికీ అవగాహన కల్పించాలన్నారు. మండల అభివృద్ధి అధికారి శివరాజ్, తహశీల్దార్ వై.చిట్టిబాబు, సచివాలయ, రెవెన్యూ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



రసాయనిక శాస్త్రం అధ్యయనం సులువు

ప్రజాశక్తి- వెదురుకుప్పం: స్థానిక డాక్టర్ వైయస్సార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రసాయన శాస్త్రవిభాగం ఆధ్వర్యంలో నేషనల్ పీరియాడిక్ టేబుల్ డేలి గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.అన్నపూర్ణ శారద మాట్లాడుతూ పీరియాడిక్ టేబుల్‌లో మూలకాలను ఒక క్రమపద్ధతిలో అమర్చడం వలన రసాయన శాస్త్రఅధ్యయనం ఎంతో సులువైందని తద్వారా రసాయన శాస్త్రపరిశోధనలు ఊపందుకొని మానవాళికి ఉపయోగపడే ఎన్నో ఆవిష్కరణలు జరిగాయన్నారు. పీరియాడిక్ టేబుల్‌కు తుది రూపినిచ్చిన ప్రఖ్యాత రష్యన్ రసాయన శాస్త్రవేత్త డిమిత్రి మెండలీఫ్‌కు ప్రపంచంలోని ప్రజలందరూ రుణపడి ఉంటారని కళాశాల వైస్ ప్రిన్సిపల్, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ వి.ప్రభాకర్‌రావు అన్నారు. రసాయన శాస్త్ర అధ్యాపకురాలు సరిత, కళాశాల ఐక్యుఏసి కో-ఆర్డినేటర్ డాక్టర్ పి.వెంకటేష్, వైఆర్‌సి కో-ఆర్డినేటర్ డాక్టర్ కె.శంకర్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

తిరుమలలో 'ఫేస్ రికగ్నిషన్'అమలు పరిశీలన



ప్రజాశక్తి - తిరుమల

శ్రీవారి దర్శనార్థం విచ్చేసే సామాన్య భక్తులకు టిటిడి అందిస్తున్న సౌకర్యాలు మరింత పారదర్శకంగా, వేగంగా అందించేందుకు వీలుగా మార్చి 1వ తేదీ నుంచి తిరుమలలో ఫేస్ రికగ్నిషన్ టెక్నాలజీని ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నట్లు టీటీడీ ఈవో ఏవి ధర్మారెడ్డి తెలిపారు. తిరుమలలోని గదులు కేటాయించే కేంద్రాలు, ఉప విచారణ కార్యాలయాలను ఈవో గురువారం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవో మీడియాతో మాట్లాడుతూ, తిరుమలలో దళారీ వ్యవస్థను పూర్తిగా తగ్గించేందుకు, టిటిడి అందిస్తున్న సౌకర్యాలు సామాన్య భక్తులకు పూర్తిస్థాయిలో చేరేందుకు ఫేస్ రికగ్నిషన్ టెక్నాలజీ ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. తిరుమలలో సర్వదర్శనం, లడ్డూప్రసాదం, గదుల కేటాయింపు, రీఫండ్ చెల్లింపు అంశాల్లో ఈ పరిజ్ఞానం ప్రయోగాత్మకంగా ప్రారంబించినట్లు తెలిపారు. తద్వారా గదులను రొటేషన్ చేసే పద్ధతిని పూర్తి స్థాయిలో అరికట్టవచ్చన్నారు. గదుల కొరకు పేర్లు నమోదు చేసుకున్న భక్తులకు త్వరితగతిన రూములు దొరుకుతున్నాయని తెలిపారు. రెండవ వైకుంఠం క్యూ కాంప్లెక్స్ నుండి టోకెన్లు లేకుండా సర్వదర్శనానికి వెళ్ళే భక్తులకు కూడా ఈ సాంకేతిక పరిజ్ఞానంతో రూ.50 ఉచిత లడ్డు టోకెన్లు ఇవ్వడం జరుగుతోందని, ఈ పరిజ్ఞానం ద్వారా లడ్డు ప్రసాదాలలో దళారి వ్యవస్థను కట్టడి చేయవచ్చని వివరించారు. అంతకుముందు ఈవో ఏఆర్పి, సిఆర్ఓ, ఎంబీసీ 34 గదుల కేటాయింపు కేంద్రాలు, ఏఎంసి, ఎస్ఎంసి, టిబిసి ఉప విచారణ కార్యాలయాలను పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈవో వెంట డిప్యూటీ ఈవోలు హరీంద్రనాథ్, భాస్కర్, ఏఈఓ వెంకటేశ్వర్లు నాయుడు, ఓఎస్డి రామకష్ణ, ఇతర అధికారులు ఉన్నారు.

ముమ్మరంగా ఓటరు స్లిప్పుల పంపిణీ

ప్రజాశక్తి- పెద్దపంజాణి : జిల్లాకలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ హనుమంతు బిఎల్ఓలకు ఓటర్ స్లిప్పును పంపిణీ చేయమని సూచించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఎల్వోలు పరిధిలో ఓటర్ స్లిప్పులను వ్యక్తిగతంగా పంపిణీ చేసి సంతకం తీసుకోవాలని అన్నారు. ఎవరైనా గ్రామాల్లో ఓటరు వారి పనుల నిమిత్తం వేరే ఊర్లలో వెళ్లి ఉంటే వారికి ఫోన్ చేసివారి కుటుంబంలో ఎవరికి ఇమ్మంటే వారికి ఆ స్లిప్పుల ఇచ్చి వారి వద్ద నుంచి సంతకం తీసుకోవాలని సూచించారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన వ్యక్తుల వద్ద ఓటర్ స్లిప్పును ఎవరు ఇవ్వకూడదని తగిన జాగ్రత్తలు తీసుకొని ఓటర్ స్లిప్పులను నేరుగా ఓటర్లకే అందించేందుకు బిఎల్వోలు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ఓటర్ స్లిప్పులు పంపిణీ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్



ఫణికుమార్, తాసీన, వీఆర్వోలు టి.సుబ్రహ్మణ్యం, ఉమాశంకర్, మనోహర్, వెంకటేష్, సరిత పాల్గొన్నారు.

రసాయన ఎరువుల వాడకం తగ్గించాలి



ప్రజాశక్తి- పెద్దపంజాణి: గ్రామీణ ప్రాంతాల్లో రైతులు రసాయన ఎరువులు వాడకం తగ్గించాలని జిల్లా వ్యవసాయ అధికారి మురళీకష్ణ అన్నారు. గురువారం మండలంలోని వీరప్పల్లి పంచాయతీ ఎర్రబల్లి గ్రామంలో పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పొలంబడి ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని స్థానిక వ్యవసాయ అధికారులకు సూచించారు. వ్యవసాయ సహాయకులు అందరూ రైతుల్లో ఆర్థికపరమైన, నిర్ణయాత్మకశక్తిని పెంపొందించడానికి కషిచేయాలన్నారు. పొలంబడి కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ సహాయకులు రైతులు రెండు ఎకరాల పొలంలో రైతులను శాస్త్రవేత్తలుగా తయారు చేయడం, 14 వారాల పాటు రైతులందరూ ఆ రెండు ఏకరాల పొలంలో వివిధ రకాల శాస్త్రీయ అధ్యయనాలు చేస్తూ సాగు ఖర్చును తగ్గించి, పంట ఉత్పత్తి, పంటనాణ్యతను పెంచుకోవడమే కాకుండా పర్యావరణాన్ని, పంట ఉత్పత్తుల్లో రసాయన అవశేషాలను తగ్గించుకోవచ్చు అని అన్నారు. వరిలో పచ్చిరొట్ట ఎరువులు, జనుము, జీలుగ వాడటం వలన భూసారం పెరుగుతుందన్నారు. పంటకు రసాయన ఎరువుల వాడకం తగ్గించి అధిక దిగుబడులు సాధించవచ్చు అని తెలిపారు. రైతులందరు నానో యూరియాను 5మిల్లిలను ఒక లీటరుకు నీటికి కలిపి పిచికారి చేసుకోవడం మంచిదని రైతులకు సూచించారు. కార్యక్రమంలో పుంగనూరు సహాయ వ్యవసాయసంచాలకులు శివకుమార్, వ్యవసాయ అధికారి రఖిబా, ఆర్బికే సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

దళితులపై దాడి చేసిన వారిని శిక్షించాలి

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి సువర్ణరాజు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నగరంలోని కోడిగుట్టలో ఇందిరమ్మ స్థలాలు కబ్జాచేసి అక్రమంగా అమ్ముకుంటున్నారని అడ్డుపడిన ఎమ్మార్పీఎస్ నాయకులు వెంకటేష్, సుబ్రహ్మణ్యం రమేష్ మరో వ్యక్తిపై చామంతి అనే వ్యక్తి అతని60మంది అనుచరులు విచక్షణా రహితంగా దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి సువర్ణరాజు, జాతీయ అధ్యక్షుడు వరదరాజులు మండిపడ్డారు. తమిళనాడులోని ఓఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను గురువారం వారు పరామర్శించారు. అనంతరం కోడిగుట్ట వద్ద సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ నలుగురి పరిస్థితి విషమంగా ఉందని, వారిపై దాడి చేసిన చామంతి అతని అనుచర గణం పైన, జిల్లా ప్రముఖ నాయకుడి పైన చర్యలు తీసుకునే విధంగా చర్యలు చేపట్టాలని వెల్లడించారు. బాధితులకు న్యాయం చేయకుంటే మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దష్టికి, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తీసుకెళ్లి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన ఉదతం చేస్తామని హెచ్చరించారు. ఇప్పటివరకు బాధితులపై కేసునమోదు చేయకపోవడం పోలీసుల తీరుకు నిదర్శనమన్నారు.



కోడిగుట్టలో ఆక్రమణకు గురైన భూములను పరిశీలిస్తున్న ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు

మాతా శిశు మరణాల నిర్మూలనే లక్ష్యం

వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ బృందం

ప్రజాశక్తి- యాదమరి



మాతా శిశు మరణాలను పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యమని వరల్డ్ హెల్త్‌ఆర్గనైజేషన్ బందంలోని వైద్యులు స్పష్టం చేశారు. గురువారం యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సచివాలయాల పరిధిలో జరుగుతున్న వ్యాధి నిరోధక టీకాల సమగ్ర నివేదికలను బృంద సభ్యులు పరిశీలించారు. మొదటగా వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ టీం డాక్టర్లు దినేష్, ప్రవీణ్ తేజ్, లోకేష్‌లు యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఐఎల్‌ఆర్‌ల పనితీరు, వ్యాక్సినేషన్, లాజిస్టిక్ పుస్తకాలను పరిశీలించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని వరదరాజులపల్లి, దాసరపల్లి, కినాటంపల్లి, జంగాలపల్లి సచివాలయాల పరిధిలో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న మహిళ ఆరోగ్య కార్యకర్తలు వేసిన వ్యాధి నిరోధకటీకాలను ఇంటింటికి వెళ్లి పరిశీలించి సంతప్తిని వ్యక్తం చేశారు. గర్భవతి నుండి చిన్నారికి ఐదు సంవత్సరాల వరకు మహిళా ఆరోగ్య కార్యకర్తలు గ్రామస్థాయిలో ఇచ్చిన వ్యాధి నిరోధక టీకాలను వారికి ఇచ్చిన ఎంసిపి కార్డులను పరిశీలించి సంతప్తిని వ్యక్తం చేశారు. యాదగిరి డాక్టర్ సురేఖ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ, మహిళా ఆరోగ్యకార్యకర్తలు అపర్ణ, శిల్పా, అమ్ములు, ప్రియ, కుమారి, విమల, గజలక్ష్మి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

బాలికలను విద్యలో ప్రోత్సహించాలి

ప్రజాశక్తి- రొంపిచెర్ల: బాలికలను విద్యలో ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రొంపిచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాజ అన్నారు. గురువారం భేటీ బచావో బేటి పడావో పురస్కరించుకుని కస్తూరిబా బాలికల, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ రాజా, దినేష్ కుమార్ మాట్లాడుతూ బాలికలను విద్యలోనూ క్రీడల్లోనూ ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బాల్యవివాహాలను అరికట్టాలని పురుషులతో సమానంగా ఎదగడానికి వారికి అవకాశం ఇవ్వాలని కోరారు. తొలి మహిళ ప్రధాని ఇందిరా గాంధీ మొదలుకొని ప్రస్తుత రాష్ట్రపతి వరకు దేశం గర్వించదగ్గ మహిళలు ఎందరో మనకు ఆదర్శంగా నిలుస్తున్నారు. అనంతరం డాక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ బాలికలపై వివక్ష పూర్తిగా తగ్గలేదన్నారు. బాలికల అక్షరాస్యత, లింగ సమానత్వం పెంపొందించినప్పుడే ఈసమస్యను పరిష్కరించుకోగలమని అన్నారు. ఈకార్యక్రమంలో హెల్త్ ఎగ్జిక్యూటర్ రాజేశ్వరి, హెల్త్ సూపర్వైజర్లు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆరోగ్య శాఖ సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.



రామకుప్పం: ఆడపిల్లలు పోటీతత్వంతో ఉన్నత చదువులు చదివి అన్నిరంగాల్లో ముందుకు సాగి తమ భవిష్యత్తును ఉత్తమ రీతిలో తీర్చిదిద్దుకోవాలని విజలాపురం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అల్తాఫ్ హుస్సేన్ పిలుపునిచ్చారు. గురువారం ఆయన స్థానిక కస్తూరిబా బాలికల పాఠశాలలో 'భేటీ బచావో బేటి పడావో' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలు చదువుతోపాటు ఆరోగ్య విషయాలపై కూడా ప్రత్యేకశ్రద్ధ చూపాలని, వారికి ఆరోగ్యం పట్ల సూచనలను సలహాలను ఇచ్చారు. నోడల్ ఆఫీసర్ డాక్టర్ సందీప్, పాఠశాల ప్రత్యేక అధికారి ఝాన్సీ రాణి, ఉపాధ్యాయ బందం, ప్రభుత్వ ఆస్పత్రి సిబ్బంది బాలు, సుకన్య, శైలజ పాల్గొన్నారు.

శాంతిపురం: మండలంలోని పలు పాఠశాలలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. రాళ్ళబూదుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యధికారి డాక్టర్ శివకుమారి మాట్లాడుతూ కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం, కడపల్లి, మోడల్‌స్కూల్ తులసినాయునిపల్లిలో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. హెల్త్ ఎజుకేటర్ ఏ.శ్రీదేవి, స్కూల్ ప్రిన్సిపాల్ లత, మస్తాన్ బి, పీహెచ్‌ఎన్ జ్యోతి, సిబ్బంది మేనక, శోభ, చక్రియమ్మ, ఆశ వర్కర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆయుర్వేద ఫార్మశీలో ఔషధాల ఉత్పత్తి సామర్థ్యం పెంపు :టిటిడి

ప్రజాశక్తి - తిరుపతిఅర్బన్: టిటిడి ఆధ్వర్యంలోని నరసింగాపురంలో గల ఆయుర్వేద ఫార్మశీలో ఔషధాల ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచేందుకు చర్యలు చేపడుతున్నామని టిటిడి జెఈవో సదాభార్గవి తెలిపారు. తిరుపతిలోని శ్రీపద్మావతి విశ్రాంతి గృహంలో గురువారం ఆయుర్వేద ఫార్మశీపై సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా జెఈవో మాట్లాడుతూ ఫార్మశీని బలోపేతం చేసేందుకు మూడు ఇండస్ట్రియల్ షెడ్లు నిర్మించామని, త్వరలో వీటిని ప్రారంభించేందుకు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. రూ.3.50 కోట్లతో ఔషధాల తయారీ యంత్రాల కొనుగోలుకు అనుమతి ఇచ్చామని, 75 శాతం యంత్రాల ఏర్పాటు జరిగిందని తెలిపారు. మొత్తం 314 రకాల ఫార్ములాలకు ఆయుష్ శాఖ నుండి అనుమతి లభించిందని, వీటిలో 60 రకాల మందులు మొదటి దశలో ఉత్పత్తి చేసి రోగులకు అందుబాటులో ఉంచుతామని చెప్పారు. పెండింగ్‌లో ఉన్న ఇంజినీరింగ్ పనుల్లో ఎగ్జాస్ట్ ఫ్యాన్లు, ఓవర్‌హెడ్ ట్యాంకు, సంపు, మరుగుదొడ్ల నిర్మాణం, సిసి కెమెరాల ఏర్పాటు, పెయింటింగ్ తదితర పనులను మార్చి 15లోపు పూర్తి చేయాలని జెఈవో ఆదేశించారు. తులసివనాల తరహాలో ఫార్మశీ ఆవరణలో ఔషధ మొక్కల పెంపకం చేపట్టాలన్నారు. డిఎఫ్ఓ ఆధ్వర్యంలో టిటిడికి చెందిన బ్రాహ్మణపట్టు, ఎస్వీ వేద విశ్వవిద్యాలయం, కల్యాణి డ్యామ్, నరసింగాపురం, ఇతర టిటిడి నర్సరీల్లో ఔషధ మొక్కలు పెంచాలన్నారు. ఈ సమీక్షలో డిఎఫ్‌వో శ్రీనివాస్, ఫార్మశీ ఇన్‌చార్జి డాక్టర్ నారపరెడ్డి, ఆయుర్వేద ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రేణుదీక్షిత్, ఐటి జిఎం సందీప్, ఇఇలు మనోహర్, మురళి, డిఇ సరస్వతి, అలిపిరి ఎవిఎస్వో విశ్వనాథం పాల్గొన్నారు.

రేపు మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: మండల సర్వసభ్య సమావేశం శనివారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు గురువారం ఓ ప్రకటనలో ఇన్‌చార్జి ఎంపిడిఓ ప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఈ సమావేశంకు మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, మండల అధికారులు, సచివాలయ కార్యదర్శులు హాజరుకావాలని కోరారు. గత సమావేశంలో ఇచ్చిన నివేదికలతో సమావేశాన్ని హాజరై మండల అభివద్ధికి, గ్రామాల అభివద్ధికి ప్రతిపాదనలకు చేయవలసిన పనులు పూర్తి సమాచారంతో రావాలన్నారు.

4న సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి- సోమల: మండల కేంద్రమైన సదుం అభివద్ధి కార్యాలయ సమావేశ మందిరంలో ఈనెల 4వ తేదీ శనివారం ఉదయం 9.30 గంటలకు సాధారణ మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో వరప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసమావేశానికి మండలంలోని అన్నిశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కోఆప్షన్ మెంబర్లు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.

వసతి గృహాల్లో

క్రిమిసంహారక మందుల స్ప్రే



ప్రజాశక్తి -సోమల: మండల కేంద్రమైన సదుం లోని వసతి గృహాలలో వైద్య ఆరోగ్య మండల శాఖ వారిచే క్రిమిసంహారక మందుల పిచికారి చేశారు. బాలుర మరియు బాలికల వసతి గృహాలలో దోమలు ఇతర వ్యాధికారిక క్రిములు నశింపజేసేందుకు మిలాధిన్ మందును గోడలకు, వసతి గృహఆవరణంలో స్ప్రే చేశారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ వార్డెన్లు షరీఫ్ భాష, మహేశ్వరి, ఎంపిహెచ్ ఈఓ ఉదయ భాస్కర్, ఎంపిహెచ్ ఎస్.నీలకంఠ, వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

సింహ వాహనంపై శ్రీవారు

ప్రజాశక్తి- సోమల: మండలంలోని ఆవులపల్లె గ్రామంలో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈకార్యక్రమంలో గురువారం సాయంత్రం స్వామివారు శ్రీదేవి భూదేవి సమేత గా సింహ వాహనంపై పురవీధులలో ఊరేగారు. గ్రామంలో విహరించిన స్వామివారికి భక్తులు కర్పూర హారతులు ఇచ్చి మొక్కుకున్నారు.



శ్రీసిటీ ఫౌండేషన్ వితరణ

ప్రజాశక్తి - సత్యవేడు రూరల్

శ్రీసిటీ ఫౌండేషన్ ద్వారా మండలంలోని మాదనపాలెం, ఇరుగుళం జడ్పీ హైస్కూళ్ల పదవ తరగతి విద్యార్థులకు "విజయ సాధన" పుస్తకాలను గురువారం ఉచితంగా పంపిణీ చేశారు. జిల్లా విద్యా శాఖకు చెందిన డిస్ట్రిక్ట్ కామన్ ఎక్సమినేషన్ బోర్డు ద్వారా పదవ తరగతి విద్యార్థుల పబ్లిక్ పరీక్షల ప్రిపరేషన్ కు ఉపయోగపడే ప్రత్యేక స్టడీ మెటీరియల్ ను "విజయ సాధన" పేరిట తయారుచేసి విక్రయిస్తున్నారు. శ్రీసిటీ ఫౌండేషన్ ద్వారా వాటిని కొనుగోలు చేసి విద్యార్థులకు అందచేశారు. మాదనపాలెంలో 21 మందికి, ఇరుగుళంలో 57 మందికి దీనిని పంపిణీ చేసినట్లు ఫౌండేషన్ ప్రతినిధి సురేంద్రకుమార్ తెలిపారు.

హత్యకేసులో ముద్దాయి అరెస్టు

ప్రజాశక్తి -సోమల:

హత్యకేసులో ముద్దాయి అయినటువంటి శేషాద్రి రడెడ్డిని గురువారం ఊటుపల్లి పంచాయతీ అంకాలమ్మ గుడి వద్ద పోలీసులు చాకచక్యంగా పట్టుకొని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు చౌడేపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ మధుసూదన్ రెడ్డి తెలిపారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ సదుం మండలం ఊటుపల్లి పంచాయతీ చల్లావారిపల్లె గ్రామానికి చెందిన రవికుమార్(40) అనే వ్యక్తిని దారుణంగా హత్య చేసిన కేసులో ముద్దాయి అయిన ఊటుపల్లి పంచాయతీ బొమ్మిరెడ్డిగారిపల్లి గ్రామానికి చెందిన రెడ్డిమల్లు శేషాద్రి రెడ్డి (51)ని ఊటుపల్లి పంచాయతీ అంకాలమ్మ గుడి వద్ద అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు తెలిపారు. శేషాద్రి రెడ్డి వ్యవసాయ భూమి వద్ద వివాదంలో ఉన్న తపిసి చెట్టు విషయంగా గత నెల 26వ తేదీ సాయంత్రం 5గంటల ప్రాంతంలో రవికుమార్‌తో గొడవపడి అక్కడే ఉన్న సీతాఫలం కర్రతో చెంపపై రెండుసార్లు బలంగా కొట్టడంతో రవికుమార్ అక్కడికక్కడే మతిచెందాడు. మతుడి భార్య హేమావతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుండగా గురువారం శేషాద్రి రెడ్డిని పట్టుకొని అరెస్టు చేసి అతని వద్ద నుండి హత్యకు ఉపయోగించిన కర్రను స్వాధీనం చేసుకొని పీలేరు పిజెసిజెకు రిమాండ్ నిమిత్తం తరలించినట్టు తెలిపారు. హత్య కేసు అత్యంత తొందరగా చేధించినందుకు పోలీస్ సిబ్బందిని అభినందించారు.

వేటగాడు అరెస్టు



ప్రజాశక్తి - పలమనేరు: అటవీ శాఖ పలమనేరు డివిజన్ పరిధిలో గురువారం ముళ్ల పందిని వేటాడిన కేసులో ఓ వ్యక్తిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు పలమనేరు ఫారెస్ట్ రేంజ్ అధికారి నయీమ్ అలీ తెలిపారు. బంగారుపాళ్యం మండలం మొగిలి గ్రామానికి చెందిన గోవిందయ్య కుమారుడైన రాజేష్ గౌనుచెరువు మొరవలో ముళ్ల పందిని వేటాడి చంపినట్లు సమాచారం రాగానే తమ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని పంది మాంసంను స్వాధీనం చేసుకొని రాజేష్‌ను అరెస్టు చేసి కేసు నమోదు చేశామని తెలిపారు. ఈకార్యక్రమంలో సుకుమార్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు తిరుపతయ్య శ్రీనివాసులు తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

పశు వైద్యశిబిరం విజయవంతం



పశువులకు టీకాలు వేస్తున్న పశువైద్యశాఖ సిబ్బంది

ప్రజాశక్తి- రామకుప్పం: మండల పరిధిలోని అయ్యప్పగానిపల్లి గ్రామంలో గురువారం రామకుప్పం ప్రభుత్వ పశువైద్యశాల అధికారుల ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్యశిబిరం నిర్వహించారు. ఎంపిపి ఎస్‌జీ.సుబ్రహ్మణ్యం ఈ శిబిరాన్ని ప్రారంభించారు. గ్రామంలోని దాదాపు 266 పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. ఎంపీపీ మాట్లాడుతూ వేసవికాలాన్ని దష్టిలో ఉంచుకొని పాడి రైతులందరూ పలు జాగ్రత్తలు తీసుకోవాలిన, పశువుల ఆరోగ్యం పట్ల చొరవ చూపాలని కోరారు. కార్యక్రమంలో పశువైద్యశాఖ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

సబ్‌స్టేషన్ ఏర్పాటుకు స్థల పరిశీలన



స్థలాన్ని పరిశీలిస్తున్న విద్యుత్ అధికారులు

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి : మండలంలోని గొల్లచీమనపల్లికి నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరు కావడంతో గురువారం ఎస్ఈ కృష్ణారెడ్డి, ఈఈ విజయన్, డీఈ చిన్నబ్బ, ఏఈ హేమచంద్రుడు స్థలాన్ని పరిశీలించారు. గ్రామపంచాయతీలోనే సబ్‌స్టేషన్‌కు స్థలం కేటాయించాలని గ్రామస్తులు వినతిపత్రం అందజేయడంతో వారు గొల్లచీమనపల్లి పరిసరాల్లో స్థలాన్ని పరిశీలించారు. సర్పంచ్ ఝాన్సీ నాగభూషన్‌రెడ్డి మాట్లాడుతూ ఇప్పటి వరకు ఉన్న లోఓల్టేజీ, విద్యుత్తు సమస్యలను ఇకపై రైతులకు, గ్రామస్తులకు ఉండవని హర్షం వ్యక్తం చేశారు.

మహిళా ఉద్యోగులకు ఆటలపోటీలు

ప్రజాశక్తి- తిరుపతి అర్బన్

ఎపి జేఏసీ, ఎపి ఎన్జీవో అసోసియేషన్ తిరుపతి నగర శాఖ అధ్యక్షులు ఎస్.సురేష్‌బాబు ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవం పురస్కరించుకుని శ్రీ వెంకటేశ్వర మెడికల్ కళాశాల గ్రౌండ్‌లో మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలను నిర్వహించారు. ఎస్వీఆర్‌ఆర్‌జి సూపరింటెండెంట్ డాక్టర్ రాధ, శ్రీ పద్మావతి నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ రోజ, రుయా సూపరింటెండెంట్ అరుణ, ఎపి జెఎసి సెక్రటరీ డి.నిర్మల, ఎపి నర్సింగ్ అసోసియేషన్ నాయకులు భువనేశ్వరి, వరలక్ష్మి, ఎపి ఎన్జీవో అసోసియేషన్ నగర కార్యదర్శి జి.బాలాజి పోటీలను ప్రారంభించారు. మార్చి 8న ఎస్వీ మెడికల్ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించే ప్రపంచ మహిళా దినోత్సవ కార్యక్రమంలో బహుమతులను ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ.గిరిబాబు, టి.సుధాకర్‌రెడ్డి, శ్రీనివాసులు, రఘు, సుబ్రమణ్యం, సరోజ, తులసమ్మ పాల్గొన్నారు.